జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం



శుక్రవారం | 17 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5

## పెండింగ్ ఓటర్ దరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి...

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- బి.ఎల్.ఓ. లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి
- ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి
- ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ




2 లో...

## కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కు
# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు

- కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ కు మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని క్యాబినెట్ నిర్ణయం
- ముఖ్యమంత్రి "రేవంత్"కు మంత్రి తుమ్మలధన్యవాదాలు
- శాస్త్ర,విద్యా రంగాలకు తెలంగాణ ప్రభుత్వ బహుమానం
- తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం
- ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తెలంగాణ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థిక సంస్కరణల శిల్పి డా. మన్మోహన్ సింగ్ పేరుతో ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ విద్యా చరిత్రలో ఒక మైలు రాయి.రాష్ట్ర ప్రభుత్వం చూపిన దూరదృష్టి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుంది. ఈ నిర్ణయం వెలువడగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి,క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు.మైనింగ్ కళాశాల నుండి విశ్వవిద్యాలయం సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడాలేని విధంగా 300 ఎకరాలలో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకుంది. అయితే ఇప్పటికే కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేసింది.ఇప్పుడు విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం విద్యా వ్యవస్థలో తన దృష్టికోణాన్ని మరింత స్పష్టంగా ప్రభుత్వం తెలియజేసినట్టయింది.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశేష కృషి ఎర్త్ సైన్సెస్ కళాశాలను డా.మన్మోహన్ సింగ్ పేరు మీద ఏర్పాటు చేయడంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. మైనింగ్ కళాశాలను

మిగతా 2 లో...




## మెరుగైన సేవలతో
# ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వైద్య పరీక్షలకు బయటకు పంపితే కఠిన చర్యలు
- ఓపి కేసుల్లో కనీసం 60 శాతం వైద్య పరీక్షలు నిర్వహించాలి
- ఆసుపత్రులకు అవసరమైన పరికరాలపై ప్రతిపాదనలు అందించాలి
- తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

2 లో...

# అక్టోబర్ 22 లోపు టీచింగ్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలి

- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయుటకు ఆసక్తి గల వారు అక్టోబర్ 22 లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సత్తుపల్లి బాయ్స్ నందు జనరల్ టిజిటి హిందీ, ఖమ్మం బాయ్స్ నందు జనరల్ జెఎల్ జువాలజీ, స్త్రీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం బాలికల జూనియర్ కళాశాల నందు జె.ఎల్. ఫిజిక్స్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని అన్నారు.జె.ఎల్, పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో

మిగతా 2 లో...

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి...
- దళారుల చేతుల్లో మోసపోకండి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి..
- ప్రభుత్వ కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మకం నేరుగా రైతుకు మద్దతు ధర.



**కల్లూరు, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి :** కల్లూరు మండలం ఎర్రబోయిన పల్లి గ్రామం మరియు చంద్రుపట్ల గ్రామాల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో తొలి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ కాలంలో కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారుల చేతులలో మోసపోకుండా ప్రభుత్వ కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని ప్రభుత్వం నుండి నేరుగా రైతుల ఖాతాల్లోకి మద్దతు ద్వారా ధర లాభం పొందాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ క్వింటాకు 500 బోనస్ అందిస్తుందని ప్రభుత్వానికి ధాన్యం అమ్ముకుంటే రైతు కు లాభం 1500 కోట్ల రూపాయలతో పంట బీమా రైతులకు ఇన్సూరెన్స్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం

మిగతా 2 లో...

## అక్టోబర్ 22 లోపు టీచింగ్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పీజీ 50 శాతం మార్కులతో పాటు బీ.ఈడీ. లో 50 శాతం మార్కులు, టి.జి.టి. హిందీ పోస్టుకు గ్రాడ్యుయేషన్ లో 50 శాతం, హెచ్.పి.టి. లో ఉత్తీర్ణత, టెట్ తప్పనిసరని, బోధన అనుభవం 3 సంవత్సరాలు ఉండి, అభ్యర్థులు ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్నారు.అభ్యర్థుల తమ పూర్తి బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్ ఫోటో కాపీలు, ఇతర పత్రాలతో సంబంధిత మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు అక్టోబర్ 17 నుంచి అక్టోబర్ 22 సాయంత్రం 4.00 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని, షార్ట్ లిస్ట్ అయినా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ నియామకాలు పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన తాత్కాలికంగా ఉంటాయని,నియామక అధికారుల నిర్ణయం తుది నిర్ణయం అవుతుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి...



(మొదటి పేజీ తరువాయి...)

అని రాష్ట్ర మంత్రివర్యులు ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల సహకారంతో ప్రతి వాడ ప్రతి పల్లె ఇంద్రమ్మ ఇల్లు మరియు కొత్త రేషన్ కార్డులు రేషన్ కార్డులు అర్హులకు అందించిన ప్రభుత్వం మన ప్రభుత్వమని రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు మద్దతు కావాలి ప్రజలు మరోసారి ఆశీర్వదించాలి అన్నారు. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తహసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ గతం లో 31 ధాన్యపు కొనుగోలు కేంద్రాలు గాను వానాకాలం పంటకు అందుబాటులోకి నూతనంగా రెండు కేంద్రాలు వచ్చాయని గత కొనుగోలు ద్వారా 6,744 రైతులకు 20 కోట్ల రూపాయల బోనస్ రూపంలో లబ్ధి పొందారని ప్రతి రైతు పండించిన ధాన్యమును తూర్పాల, మట్టి గడ్డలు లేకుండా ఆరబెట్టుకుని మాయిచ్చర్ 17% నిర్ధారించుకొని సన్న రకానికి 2389/–దొడ్డు రకానికి మద్దతు ధర 2369/–రూపాయలు మద్దతు ధర ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని సూచించారు. అందుబాటులోకి ధాన్యం డ్రయర్స్ మరియు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రికార్డు స్థాయిలో గన్ని బ్యాగులు టార్పిలిన్ పట్టాలు వానకాలంలో రక్షణ చర్యలు కు కేంద్రాల కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారని దళారుల చేతుల్లో మోసపోకుండా వారానికి ఒకసారి ధాన్యం కొనుగోలు కేంద్రాలని గ్రామపంచాయతీ సెక్రటరీలు మరియు సివిల్ సప్లై అధికారులు సమీక్షిస్తారని రైతులు పడిన కష్టానికి తగిన ఫలితం పొందాలని సూచించారు. కేంద్రాల కమిటీ సభ్యులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రావు ఏనుగు సత్యంబాబు డీసీఎంఎస్ సందీప్ సూపర్వైజర్ నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షులు ఎగుపాటి రాంబాబు గ్రామ కాంగ్రెస్ నాయకులు పోట్రు అర్జున్ రావు ఏఎంసీ దొడ్డపనేని శ్రీనివాసరావు భక్తుల రాము రేపాకుల రామకృష్ణ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు బాగా పనిచేస్తే హయ్యర్ రెఫరల్ ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గడమే కాకుండా ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న 7 వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాల్సిన అవసరం ఉందని అన్నారు.వైద్య విధానం పరిషత్ ఆసుపత్రులలో ప్రసవాలు జూలైలో 47 నుంచి సెప్టెంబర్ 74 కు చేరాయని, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి ఆసుపత్రిలో మంచి ఫలితాలు రాగా,కల్లూరు,వైరా,సత్తుపల్లి ,పెనుబల్లి, మధిర ఆసుపత్రులలో ఆశించిన పురోగతి లేదని కలెక్టర్ అన్నారు. 10 మంది గైనకాలజిస్ట్ స్టాఫ్ ఉన్నప్పటికీ కేవలం 74 ప్రసవాలు మాత్రమే జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఏ.ఎన్.సి.రిజిస్ట్రేషన్ నమోదు కూడా మన దగ్గర తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి పరిధిలోని ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి పరిధిలో పి.హెచ్.సి.వైద్య అధికారులతో వెంటనే సమావేశం నిర్వహించాలని, ప్రతి ఏరియాలో ఆ నెల ఎన్ని ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందో వివరాలు మన దగ్గర అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రజలు మన ఆసుపత్రి వైద్యం కోసం రావడం లేదంటే మన పనితీరు బాగా లేదని అర్థమని, ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకంతోనే మన పని తీరు తెలుస్తుందని అన్నారు. వైద్య విధాన ఆసుపత్రులలో నెలకు కనీసం 200 ప్రసవాలు జరగాలని, ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ప్రసూతి తర్వాత పుట్టిన పిల్లలకు వచ్చే సమస్యల పరిష్కారం కోసం అవసరమైన బేబీ వార్మర్స్, ఇతర పరికరాల స్థితిగతులపై నివేదిక అందించాలని అన్నారు.వైద్య విధాన పరిషత్ సంబంధించి డయాగ్నోస్టిక్ హబ్ కు పంపే పరీక్షల శాంపిల్స్ చాలా తక్కువగా నమోదు కావడానికి గల కారణాలు కలెక్టర్ ఆరా తీశారు. టి.వి.వి.పి. ఆసుపత్రిలో 5 వేలకు పైగా ఔట్ పేషెంట్ ల సంఖ్య ఉన్నప్పటికీ వైద్య పరీక్షలు 1400 కూడా చేసుకోలేక పోవడం ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. ఓపి కేసుల్లో కనీసం 60 శాతం వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.వైద్య పరీక్షలకు బయటకు పంపుతున్నారు అనే మాట ప్రజలలో బాగా వినిపిస్తుందని, ఇటువంటి అంశాలను తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వైద్య విధాన పరిషత్ సంబంధించి ప్రతి రిపోర్ట్ ఆన్‌లైన్ లో నమోదు చేయాలని అన్నారు.వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు అవసరమైన ఎక్స్ రే, ఈసిజి యంత్రాలపై ప్రతిపాదనలు అందించాలని,వారం రోజులలో సిబిపి యంత్రాల డెలివరీ పూర్తి కావాలని అన్నారు.వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్లు ద్వారా అవసరమైన రోగులకు సర్జరీలు ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించాలని అన్నారు.రాబోయే మూడు నెలల కాలంలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో మోకాల మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.మేజర్ శస్త్ర చికిత్స లకు అవసరమైన పరికరాలను ఎం.ఐ.డి.సి. ఉన్నతాధికారులతో చర్చించి ప్రాధాన్యత క్రమంలో జిల్లాకు తెప్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కంటి శస్త్ర చికిత్సల నిర్వహణకు స్పెషల్ ఓటి నిర్మాణం తిరుమలాయపాలెంలో చేసేలా ప్రతిపాదనలు అందిస్తే రెవెన్యూ మంత్రితో చర్చించి నిధుల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. మన ఆసుపత్రి నుంచి చేసిన రిఫరెన్స్ ఫాలో అప్ చేయాలని అన్నారు. మన దగ్గర నుంచి ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేయడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, పాలేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి రమేష్, సూపరింటెండెంట్లు, సంబంధిత వైద్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారువీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, వైరా తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డి.టి. అన్సారీ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు

(మొదటి పేజీ తరువాయి...)

విశ్వవిద్యాలయంగా మార్చడంలోనూ, మన్మోహన్ సింగ్ పేరు ఖరారు చేయడంలోనూ ఆయన విశేష కృషి చేశారు. తమ జిల్లాకు విశ్వవిద్యాలయం దక్కడం ద్వారా తాను కలగన్న స్వప్నం సాకారమైందని తుమ్మల పేర్కొన్నారు.రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ విద్యా రంగానికి కొత్త దిశను చూపుతుంది. అని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులకు మంచి విద్యావకాశాలు లభించే అవకాశాలు ఏర్పాడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.300 ఎకరాల్లో అద్భుత ప్రాజెక్ట్ దేశానికే తలమానికం సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ ఉన్న స్థావరంలోనే 300 ఎకరాల విస్తీర్ణంలో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ రూపుదిద్దుకుంటోంది. అత్యాధునిక ల్యాబ్ లు, అంతర్జాతీయ ప్రమాణాల పరిశోధనా సౌకర్యాలతో ఈ విశ్వవిద్యాలయం దేశంలోనే ఒక ప్రత్యేక మోడల్ గా నిలవనుంది. ఇక్కడి నుండి వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యా, శాస్త్ర పరిశోధనల్లో ముందంజ వేయనున్నారు. భూవిజ్ఞానం,ఖనిజ వనరుల వినియోగం, పర్యావరణ సంరక్షణ వంటి రంగాల్లో పరిశోధనలు కొనసాగనున్నాయి.భవిష్యత్తు తరాల కోసం శాస్త్రీయ కేంద్రం ఈ విశ్వవిద్యాలయంలో జియోకెమిస్ట్రీ, జియోఫిజిక్స్, ప్లానెటరీ జియాలజీ, స్ట్రక్చరల్ జియాలజీ, పర్యావరణ భూగర్భశాస్త్రం వంటి కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.భూగర్భ వనరుల పరిశోధనకు, దేశ సుస్థిర అభివృద్ధికి ఇది ప్రధాన కేంద్రమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం ఖనిజ సంపదకు నూతన గుర్తింపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహజ వనరులు, బొగ్గు, ఖనిజాలతో సమృద్ధిగా ఉంది. ఇది దక్షిణ భారతదేశానికి ఖనిజ నిధి గా పరిగణించబడుతోంది. ఈ ప్రాంతంలో నేషనల్ హైవేకు సమీపంగా 300 ఎకరాల విస్తీర్ణంలో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటవుతోంది. సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డు, హెవీ వాటర్ ప్లాంట్ ,నావా లిమిటెడ్, ఫెరో ఎల్లాయ్ పరిశ్రమలు, విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. అదేవిధంగా, 20 కిలోమీటర్ల దూరంలో ప్రతిపాదిత విమానాశ్రయం కూడా రానుంది. గోదావరి నది సమీపంలో ఉండడం వలన నీటి సమస్యలు ఉండవు.ఉపాధి అవకాశాల పునరుజ్జీవనం విశ్వవిద్యాలయం ఏర్పాటుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాలు లభించనున్నాయి. వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసి పరిశోధన, పరిశ్రమల రంగాల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది.జాతీయస్థాయి గుర్తింపు గర్వకారణం తెలంగాణకు మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుంది. మాజీ ప్రధాని గౌరవార్థం ఈ పేరు పెట్టడం రాష్ట్రానికి గౌరవకారణం. భద్రాద్రి కొత్తగూడెం పేరు ఇకపై జాతీయ స్థాయిలో మారు మ్రోగనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంబరాలు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆనందోత్సాహం వెల్లివిరిసింది. ప్రజలు,విద్యార్థులుశాస్త్రవేత్తలు,ప్రజా ప్రతినిధులు విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ పేరు రావడం పట్ల గర్వంగా భావిస్తున్నారు. విద్యార్థి సంఘాలు,ప్రజాసంస్థలు,విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

# నగరంలోని ప్రధాన రహదారులు రోడ్లు పాడైపోయిన గుంటలు మరమ్మతులు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రోడ్ల పరిస్థితిని మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుంది, నగరంలోని ప్రధాన రహదారులు, రోడ్లు పాడైపోయిన, గుంటలు ఏర్పడిన ప్రదేశాలను గుర్తించి మరమ్మత్తు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గురువారం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఐ.ఏ.ఎస్ మేయర్ పూనకొల్లు నీరజ తో కలిసి నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించి, రోడ్ల మరమ్మత్తు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోడ్లపై పాడైపోయిన ప్రదేశాలను పూర్తిగా తొలగించి, కోల్డ్ మిక్స్‌తో, పెద్ద గుంటలను హాట్ మిక్స్ తో పూడ్చే పనులు జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించారు.కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడా గుంటలు లేకుండా సాఫీగా, అందంగా ఉండే రోడ్లు అందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలం తరువాత రోడ్లు దెబ్బతినే సమస్యలు మళ్లీ తలెత్తకుండా నాణ్యతా ప్రమాణాలతో కోల్డ్ మిక్స్ మరియు హాట్ మిక్స్ తో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ ఫ్లాగ్ డే తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మూడు భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీలోపు సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని, అదేవిదంగా జిల్లా స్థాయిలో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని పోలీస్ కమిషనర్ సూచించారు.వ్యాసరచన అంశం డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు.పోటీలో పాల్గొనే విధానం కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి https://forms.gle/jaWLdt2yhNrMpe3ఈ మీ పేరు, విద్యార్హత మరియు ఇతర వివరాలు నమోదు చేయండి.వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం (image) లేదా PDF ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి. మరిన్ని వివరాల కోసం 8712659256 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విధ్యార్థులతో పాటు,ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.

# ఆరోగ్య మహిళా కార్యక్రమమును సందర్శించిన అదనపు కలెక్టర్, అదనపు రాష్ట్ర డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.ఏ.ఎస్, అదనపు రాష్ట్ర డైరెక్టర్ డా. శశిశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆరోగ్య మహిళా కార్యక్రమంను వేరువేరుగా సందర్శించి మహిళ లకు అందుతున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలు, వైద్య చికిత్సలను పర్యవేక్షణ చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని రాష్ట్ర అదనపు డైరెక్టర్ డా. శశిశ్రీ సందర్శించి ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద జరుగుతున్న స్క్రీనింగ్ కార్యకలాపాలను డా. శశిశ్రీ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు సమీక్షించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు, మహిళలకు అందజేస్తున్న స్క్రీనింగ్ మరియు నిర్ధారణ సేవ ల విధానాన్ని వివరంగా సమీక్షించా రు. వైద్య సిబ్బంది సేవల వివరాలు, సిబ్బంది నైపుణ్యాలు , సేవల నాణ్యత, కార్యక్రమం అమలులో పాటించాల్సిన మార్గదర్శకాలపై సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య రక్షణ మరియు వ్యాధుల ప్రాథమిక నిర్ధారణలో మరింత సమర్థతతో ముందుకు సాగాలని డా. శశిశ్రీ తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) డా. శ్రీజ, ఐ.ఏ.ఎస్. ఆరోగ్య మహిళా ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ఆరోగ్య మహిళా క్లినిక్‌లకు రిఫర్ చేయబడిన రోగులకు సక్రమమైన నిర్ధారణ సేవలు అందించేందుకు ప్రతి మంగళవారం గురువారం రోజుల్లో రేడియాలజిస్ట్ సేవలను ఏర్పాటు చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా స్త్రీలకు అనేక వ్యాధులకు పరీక్షలు, చికిత్సలతో పాటు వ్యాధులపట్ల అవగాహనా కల్పించి మహిళల ఆరోగ్యం పట్ల వున్న అపోహలను, అనుమానాలను దూరం చేస్తున్నారని జిల్లా అదనపు కలెక్టర్ డా.శ్రీజ, ఐ.ఏ.ఎస్. తెలిపారు. వారితో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.....

- మండలంలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలి.....
- బీసీ రిజర్వేషన్ సాధనకై నేడు నిరసన....
- సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...




**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల విస్తృత స్థాయి సమావేశం పెండ్యాల నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ సంతకం పెట్టకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి మోడీ తాను బీసీనని చెప్పుకుంటూ అధికారం చేపట్టిన ఈ 11 ఏళ్లలో బీసీలకు ఏం న్యాయం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.బిజెపికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం రూరల్ మండలంలో అనేక రోడ్లు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని మంగళగూడెం నుంచి పల్లెగూడెం,కామంచి కల్ నుంచి ఖమ్మం,అలాగే పల్లెగూడెం నుంచి నాయుడుపేట వరకు గల రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని నిత్యం వేల వాహనాలు తిరిగే ఈ రహదారుల వెంట రోడ్లు అసంపూర్తిగా ఉండడంతో దుమ్ము,ధూళి లేచి వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని మంత్రి పొంగులేటి,అధికారులు రోడ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం రూరల్ మండలంలో అనేక సమస్యలు తాండవం చేస్తున్నాయని మంత్రి పొంగులేటి దృష్టి సారించి మండలంలో సమస్యలు పరిష్కరించాలన్నారు.లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగు రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.బీసీ రిజర్వేషన్ల సాధన కొరకు నేడు శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉంటుందని,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండలంలోని సీపీఎం శ్రేణులను,అభ్యుదయ వాదులను,బీసీలను కోరారు.ఈ సమావేశంలో రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,బషీరుద్దీన్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ,వడ్లమూడి నాగేశ్వరరావు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పెండ్యాల సుమతి,తోట పెద్ద వెంకట రెడ్డి,మండల కమిటీ సభ్యులు యామని ఉపేందర్,మడిపల్లి వెంకన్న,జక్కంపూడి కృష్ణ,ధనియాకుల రామయ్య,ఆర్వపల్లి శ్రీను,వరగాని మోహన్ రావు,చామకూరి రవీందర్,పొన్నెకంటి అనీష్,దుండిగల వెంకటేశ్వర్లు,ఏటుకూరి ప్రసాద్ రావు,పాపిట్ల సత్యనారాయణ, పొన్నం వెంకటరమణ, శాఖ కార్యదర్శులు దొడ్డ వెంకటప్పయ్య,వరగాని వెంకటేశ్వర్లు,గుద్దటి నాగయ్య,రేగళ్ల రాములు,మందాటి కృష్ణారెడ్డ,కత్రం ఉపేందర్,కొప్పుల ఉపేందర్,మద్ది వెంకటరెడ్డి,పొన్నం భాస్కర్,కస్థల ఆంథోని,ఏపూరి వర కుమార్,కర్లపూడి వెంకటేశ్వర్లు,ఏటుకూరి సతీష్,ఏటుకూరి పద్మ,శానం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 18న జరిగే ఖమ్మం జిల్లా బంద్ విజయవంతం చేయాలి జిల్లా కన్వీనర్స్ పిండిప్రోలు రామమూర్తి బత్తిని మధు గౌడ్ పిలుపునిచ్చారు.బిసి జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బి సి రిజర్వేషన్లను రక్షించుకోవడమే ధ్యేయంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 18 నా తెలంగాణ బంద్ ను విజయవంతం చేయండి,ప్రతి ఒక్క బీసీ బిడ్డ బందులో పాల్గొని మన ఐక్యతను చాటి చెప్పాలని మన రిజర్వేషన్లు మనం సాధించుకునే అంతవరకు పోరాటం చేయాలని కోరుతున్నాం అదేవిధంగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ వర్కింగ్ చైర్మన్ ఆర్ కృష్ణయ్య గారు జాజులా శ్రీనివాస్ గౌడ్ అన్ని పార్టీల అధ్యక్షులను కలిసి బందుకు మద్దతు కొరడం జరిగింది కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం, ml న్యూడెమోక్రసీ, తెలంగాణ జన సమితి, బిజెపి బిఆర్ఎస్ ఇన్ని పార్టీల మద్దతు ప్రకటించడం జరిగింది అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కూడా అన్ని పార్టీలు సహకరిస్తాయని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కూడా పాల్గొని 18న జరిగే బంద్ విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మోత్కూరు వెంకటేశ్వర చారి మొరం పాపారావు పోతగాని రమణ కుమార్ చిన్నోజు పుల్లయ్య అనుముల సోమయ్య బొల్లి నాగరాజు యాదవ్ నాగ రామాచారి యామా రవికుమార్ గుడిగంటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం కమిషనరేట్,పరిసర ప్రాంతాల వాహనదారులకు ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల సూచనలు

- ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి. ప్రజాజ్యోతి :** ప్రతి రోజు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, నెంబర్ ప్లేట్స్ అసంపూర్తిగా ఉన్న వాహనాలు ఆపి వాటికి ఫైన్ వేసి పాత చలానాలు చెల్లించిన తరువాత పంపడం జరుగుతుంది.బుల్లెట్ సైలెన్సర్ మార్చి నడిపే వారి బైక్ ని ఆపి వాటికి ఫైన్ వేసి బుల్లెట్ సైలెన్సర్ మార్చిన తరువాతనే బైక్ పంపించడం జరుగుతుంది.పాత బుల్లెట్ బైక్స్ కి కూడ కొత్త సైలెన్సర్ మార్చాల్సి ఉంటుంది.కావున వాహనదారులు తప్పకుండ మీ వాహనాలకు రవాణా శాఖ నిర్దేశించిన రీతిలో నెంబర్ ప్లేట్స్ ఉండేలా కంపెనీ సైలెన్సర్ ఉండేలా చూసుకోగలరు. లేనియెడల పోలీసులు మీ వాహనాలు ఆపినప్పుడు మీ విలువైన సమయం వృధా కావొచ్చును, మీరు వెళ్ళే పనికి ఆలస్యం కావొచ్చును. కాబట్టి అసౌకర్యం కి గురికాకుండా వాహనదారులు అందరూ స్వచ్ఛందంగా మీ వాహనాలకు నెంబర్ ప్లేట్స్, సైలెన్సర్ సరియైన రీతిలో ఉండేలా చూసుకోగలరని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ అన్నారు.

## త్రివేణిలో వరల్డ్ డిక్షనరీ డే



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక త్రివేణి పాఠశాలలో ఈరోజు వరల్డ్ డిక్షనరీ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులకు వొకాబులరీ మరియు డిక్షనరీ ఉపయోగం మీద వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచ నిఘంటువుల దినోత్సవాన్ని జరుపుకుంటారు.దీనికి ప్రధాన కారణం, 18వ శతాబ్దపు ప్రముఖ నిఘంటువుల రచయిత నోవా వెబ్స్టర్ ఇదే రోజున జన్మించారు. భాషా అభివృద్ధికి నిఘంటువులు అందించిన సేవలను గుర్తు చేసుకోవడానికి ఈ రోజును పాటిస్తారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిఘంటువుల దినోత్సవం సందర్భంగా,భాషాభిమానులు, విద్యార్థులు, పండితులు నిఘంటువుల ప్రాముఖ్యతను తెలుసుకుంటారు. భాషా పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోవడానికి, కొత్త పదాలను నేర్చుకోవడానికి, తమ సంస్కృతిని, భాషను గౌరవించుకోవడానికి వరల్డ్ డిక్షనరీ డే ప్రోత్సహిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు, సి ఆర్ ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్,సందీప్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీ కాఫీ కేఫ్ ను ప్రారంభించిన రూరల్ సిఐ ముష్క రాజు..



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద టీ కాఫీ కేఫ్ ను ఖమ్మం రూరల్ సిఐ ముస్కరాజు గురువారం ప్రారంభించారు. అనంతరం కేఫ్ యజమాని సిఐ రాజును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యజమాని బంధుమిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్, శస్త్రచికిత్స

- 15 సంవత్సరాల లోపు పిల్లలకే అవకాశం
- ఈ నెల 16 నుండి 24వ తేదీ వరకు అందుబాటులో సేవా కార్యక్రమం
- వాసన్ ఐ కేర్ వైద్యులు ఎస్వీఎం శివరాం, కిషన్ అజ్మీరా, సృజన్ సీపా



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** దీపావళి పండుగ సందర్భంగా మనం కాల్చే పటాకుల వల్ల కలిగే కంటి గాయాలకు వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో ఉచితం కన్సల్టేషన్,శస్త్రచికిత్సలు నిర్వహించబడునని వైద్యులు ఎస్వీఎం శివరాం, కిషన్ అజ్మీరా, సృజన్ సీపా తెలిపారు.గురువారం సాయంత్రం ఖమ్మంలోని వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 15 ఏండ్ల లోపు పిల్లలకే ఈ అవకాశముందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ఈ నెల 15 నుండి 24వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఈ సేవలు వాసన్ ఐ కేర్ అన్ని బ్రాంచీలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రోగుల నుండి ఫార్మసీ,అనస్తీషియా, ఆప్టికల్ సేవలకి కేవలం ఖర్చు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగతా వైద్య సేవలన్నీ ఉచితమేనన్నారు. తమ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ, ఈహెచ్ఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. దీపావళి సందర్భంగా కంటి గాయాలు నివారించడానికి పలు సూచనలు చేశారు. పటాకులు వెలిగించే సమయంలో రక్షణ కళ్లజోడులు (సేఫ్టీ గాగుల్స్) ధరించాలని, కనీసం 5–6 మీటర్ల దూరం పాటించాలని సూచించారు. పటాకులు వెలిగించే సమయంలో చేతిలో పట్టుకొని కాకుండా దీర్ఘ దూపదండతో (అగరబత్తి) వెలిగించాలని,పటాకులు తాకిన తరువాత చేతులు కడుక్కోకుండా కళ్లను తాకవద్దని సూచించారు. గాయం అయితే కళ్లను రుద్దవద్దు,కడగవద్దు, ఒత్తిడి చేయవద్దన్నారు.కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుపోయినా తీయవద్దని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. అత్యవసర సహాయానికి టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800 571 2222 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. దీపావళి రోజున కూడా అత్యవసర కంటి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. భారతదేశంలో అగ్రగామిగా వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఆధునిక సాంకేతికతతో,అనుభవజ్ఞులైన నేత్ర వైద్యుల బృందంతో, ఉత్తమ కంటి చికిత్సలను అందిస్తోందన్నారు.సమాజానికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, నిరోధక సంరక్షణను ప్రోత్సహించడం, ప్రతి పండుగను సురక్షితంగా జరుపుకోవడాన్ని ప్రేరేపించడం తమ లక్ష్యమన్నారు. 'ఈ దీపావళి మన కళ్లలో వెలుగులు నింపే పండుగ కావాలని, గాయాలు కాదు ప్రతి చిన్నారి కళ్లలో వెలుగులు మెరుస్తూ ఉండేలా పండుగ జరుపుకుందామని అభిలాషవ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ బాల మణికంఠ, సిబ్బంది పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షురాలిగా తన దరఖాస్తును పరిశీలించాలి.

- పగడాల మంజుల



**కారేపల్లి, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి:** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తన పేరును పరిశీలించాలని ఏఐసిసి పరిశీలకులు మహేంద్రకుమారు , పిసిసి జనరల్ సెక్రటరీ రవళి రెడ్డికి సింగరేణి మండలానికి చెందిన రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల గురువారం తన దరఖాస్తును అందజేశారు. ఏఐసిసి ఆదేశానుసారం, పిసిసి నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎంపిక నిమిత్తం దరఖాస్తుల స్వీకరణలో భాగంగా గురువారం వైరా నియోజకవర్గంలోని సింగరేణి, ఏనుకూరు, జూలూరుపాడు, వైరా, కొనిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోటీ చేయదల్చుకున్న వారు, నాయకుల అభిప్రాయాలు తెలిపే కార్యక్రమాన్ని వైరా నియోజకవర్గ పరిధిలోని ఏనుకూరు, వైరా మండల కేంద్రాల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి మండలానికి చెందిన పగడాల మంజుల డిసిసి అధ్యక్షులుగా నా పేరును పరిశీలించాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సమక్షంలో పరిశీలకులకు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులో ఆమె మొదటి నుంచి నేను కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేశాను, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల తరపున పనిచేశాను. ఎన్నో ఓ దుదుడుకులను ఎదుర్కొని పార్టీ కోసం పని చేసి పార్టీ అభివృద్ధికి పనిచేశానని, అందు నిమిత్తం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నా పేరును పరిశీలించాలని ఆమె పేర్కొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి ధూప దీప నైవేద్య పథకం అమలు.

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



**కారేపల్లి, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గల పెద్దమ్మ తల్లి దేవాలయానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ తరపున ధూప దీప నైవేద్య పథకాన్ని అమలుపరిచింది. ఈ పథకం అమలు పత్రాన్ని గురువారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ చేతుల మీదుగా ఏన్కూరులో ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ కారేపల్లిలో గ్రామ దేవత అయిన పెద్దమ్మ తల్లి ఆలయం లో ధూప దీప నైవేద్యం నకు ఇతర దైవ కార్యక్రమాల ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులు నా దృష్టి తీసకరాగా వెంటనే ఈ విషయాన్ని దేవాదాయ శాఖకు తెలియపరిచాను. ప్రభుత్వం వారు నెలకు పదివేల రూపాయల చొప్పున ఈ నెల నుంచి దేవాలయానికి ధూప దీప నైవేద్యం పథకము మంజూరు చేశారు. ఆలయ కమిటీ,పూజారి ఈ డబ్బులను అమ్మవారి పూజకి వినియోగించి నిత్యం పూజలు చేయగలరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఎం మల్లికార్జునరావు, ఆలయ చైర్మన్ తురక నారాయణ, కోశాధికారి పేర్ని వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ ఈవో ఎస్ వి డి ప్రసాద్,సిబ్బంది గణితి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, నాయకులు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, భానోత్ రామ్మూర్తి నాయక్, బానోత్ దేవల నాయక్, అడ్డగోడ ఐలయ్య, ఎస్కే పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన పోషణ మాస ఉత్సవాలు..



**కల్లూరు, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి :** ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ మండల పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్ లో ముచ్చారం గ్రామపంచాయతీ రైతు వేదిక నందు పోషణ మాస ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ రత్తమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల పిల్లలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల కొరకు పిల్లలకు మంచి అలవాట్లు, ప్రీ స్కూలు కృత్యాలు,కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. బరువు తక్కువ పిల్లల్ని గుర్తించి లోప పోషణ లేకుండా ఎన్. ఆర్ .సి. కి రిఫర్ చేసి వైద్యుల పర్యవేక్షణతో బాలామృతం ప్లస్సు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అందరూ వినియోగించుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత, భవాని , సంధ్య., పంచాయతీ సెక్రటరీ , టీచర్స్ , ఏఎన్ఎం చిట్టెమ్మ , అంగన్వాడిటీచర్స్,ఆయాలు,ఆశా వర్కర్లు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## త్రివేణిలో ప్రపంచ ఆహార దినోత్సవ అవగాహన కార్యక్రమం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక త్రివేణి లో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మంచి ఆహారపు అలవాట్లు, ఆహార భద్రత గురువారంగురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న జరుపుకుంటారు. 1945లో ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార,వ్యవసాయ సంస్థ స్థాపనను గుర్తుచేసుకోవడానికి ఈ రోజును ఏర్పాటు చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రత,పోషకాహారం,ఆకలి నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్న వాస్తవాన్ని తెలియజేయడం, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, పోషకమైన ఆహారం అందేలా చూడడం,భవిష్యత్తు తరాలకు కూడా ఆహారం అందించే విధంగా స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం,కొన్నిచోట్ల ఆహారం వృథా అవుతుంటే, మరికొన్ని చోట్ల కనీస ఆహారం దొరకడం లేదని ప్రజలకు గుర్తుచేయడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు,సి ఆర్ ఓ మురళీకృష్ణ,వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న ,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుమతి లేని అనధికార భవనాన్ని తొలగించిన ఖమ్మం మున్సిపల్ అధికారులు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని బ్రాహ్మణ బజార్ కిల్లా ప్రాంతంలో ఉన్న అనధికారిక అనుమతి లేని నిర్మాణాన్ని అలాగే అజీజ్ గల్లీలో ఉన్న మరో అనధికారిక అనుమతి లేని నిర్మాణాన్ని కూడా మున్సిపల్ అధికారులు జేసీబీల తో తొలగింపజేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ వసుంధర టీపీఎస్ తేజస్విని , బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు దివ్య శశి కుమార్, ప్రవీణ్ కుమార్ ,దుర్గ సాయి కిరణ్ డి అర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిధిలోని రైతులకి వ్యవసాయ శాఖ వారి విజ్ఞప్తి



**ముదిగొండ, అక్టోబర్ 16 ( ప్రజాజ్యోతి )** ముదిగొండ మండల పరిధిలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 కింద ముదిగొండ మండలానికి మ్యానువల్ స్ప్రేయర్లు-230 పవర్ స్ప్రేయర్లు 32 పవర్ టిల్లర్లు 1బ్రష్ కట్టర్లు 2 పవర్ ఫీడర్ 1వీటికి గాను ఈ నెల 17వ తారీఖు నుంచి 24వ తారీఖు వరకు ముదిగొండ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు స్వీకరించబడును చిన్న సన్న కారు మరియు ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ మీద ఇవ్వబడును దీనికి కావలసిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్ 3 పట్టాదారు పాస్ బుక్ 3 3 రైతు పాస్ ఫోటోలు – 3 తీసుకొని రాగలరు అని అన్నారు.

## విద్యార్థి దశలో పోతురాజు చూపిన ప్రతిభ ప్రశంసనీయం: ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, అక్టోబర్16(ప్రజాజ్యోతి ):** సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ విద్యార్థి దశలోనే అద్భుతమైన కథలు రాసి ఆవుల పోతురాజు నేటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.గురువారం సత్తుపల్లిలో గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ ప్రచురించిన పోతురాజు బాల సాహిత్య రచన 'నాన్నే నాహీరో'పుస్తకాన్ని ఎమ్మెల్యే దంపతులు రాగమయి దయానంద్ ఆవిష్క రించారు.పిల్లల లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినట్లయితే పోతురాజు వంటి ఆణిముత్యాలు సమాజానికి అందుతారని ఆమె పేర్కొన్నారు.పేదరికం సృజనాత్మక శక్తికి అడ్డు కాదని,గుడారంలో నివసించినా తన రచనా ప్రతిభను సమాజం గుర్తించేలా పోతురాజు కృషి చేసాడని అభినందించారు.ప్రతిభ గల పేద విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని తెలిపారు.పోతురాజును తల్లి తిరుపతమ్మను,పోతురాజును ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి,ఎన్.సి.హెచ్. వెంకటాచార్యులు దంపతులను,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోందు షేక్,ప్రచురణ చేసిన గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆషా డైరక్టర్ రామిశెట్టి శ్రీనివాస రావు,పసుపులేటి నాగేశ్వర రావు,మహమ్మద్ షాకీర్ హుస్సేన్, గోలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

- సూపర్వైజర్ గీతా బాయ్

**కారేపల్లి, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని కొమ్ముగూడెం అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా గురువారం గ్రామంలోని తల్లుల సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని సూపర్వైజర్ టి గీతాబాయి ఆధ్వర్యంలో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టి కరమైన ఆహారం తీసుకోవాలి, 7 నెలలు నుంచి పిల్లలకి ఆహారం తినిపించాలని ఏ విధమైన ఆహారం పెట్టాలి ఏ విధంగా తినిపించాలి అనే విషయంపై తల్లులకి అవగాహన కల్పించడం జరిగింది. తక్కువ ఖర్చుతో ఆకుకూరలతో, కూరగాయలతో పోషకాహారాలు తీసుకోవాలి. అదేవిధంగా 7 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడి కేంద్రంలో ఇస్తున్న బాలామృతం పిల్లలకి తినిపించాలి, మునగాకు కరివేపాకు పొడి ఎలా తయారు చేసుకోవాలో చెప్పటం జరిగింది, పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకి చూపించడం జరిగింది. అనంతరం గ్రామములో త ల్లులతో గ్రామములో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.

## గాంధీ నగరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

**కారేపల్లి, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి :** మహిళలపై దాడికి పాల్పడి గాయపరిచిన ముగ్గురు వ్యక్తులపై గురువారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై బైరు గోపి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలోని గాంధీ నగర్ గ్రామానికి చెందిన ఈసాల కోటమ్మ ఈనెల 2న గ్రామ సమీపంలోని తమ వ్యవసాయ భూమిలో గేదెలను మేపుతుండగా అదే గ్రామానికి చెందిన ఈసాల వెంకన్న అతని కుమారులు ఈసాల ఉదయ్,ఈసాల రాకేష్ లు దాడికి పాల్పడి గాయపరిచినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## సత్తుపల్లి డిస్పెన్సరీలో గైనకాలజిస్టును నియమించాలి

- ఐఎన్ టియుసి నాయకుడు తీగల క్రాంతి కుమార్



**సత్తుపల్లి, అక్టోబర్1 6 ( ప్రజాజ్యోతి ):** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి డిస్పెన్సరీని అన్ని వసతులతో ఆధునికరించి గైనకాలజిస్ట్ డాక్టర్ ని నియమించాలని కోరారు. ఐఎన్ టియుసి నాయకుడు తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సత్తుపల్లిలో సింగరేణి సంస్థ మరియు అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు.సత్తుపల్లిలో వున్న సింగరేణి డిస్పెన్సరీ నందు 'గైనకాలజిస్టు' లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలలో ఎవరైనా డెలివరీకి వెళ్ళాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. డెలివరీ మెయిన్ ఆసుపత్రిలో చేసినప్పటికీ, గర్భిణిగా ఉన్న సమయంలో తరచూ గైనకాలజిస్టు సలహా ప్రకారం నడుచుకోవలసి వుంటుంది. గైనకాలజిస్టు సలహా మరియు సూచనల కొరకు సత్తుపల్లి నుండి సుమారు 90 కి.మీ.ల దూరంలో వున్న కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రికి తరచూ వెళ్ళడానికి గర్భిణీ స్త్రీలు అనేక వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు.కార్మికుల కుటుంబాలలో వున్న 10 సం.ముల లోపు పిల్లలకు అత్యవసర చికిత్సకు స్థానిక డిస్పెన్సరీలో పిల్లల డాక్టరు, ఐ.సి.యు లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు అనేక సందర్భాలలో ఆందోళనకు గురువతున్నారు.సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 16 మిలియన్ టన్నులకు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.సింగరేణి యాజమాన్యం , అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి , గైనకాలజిస్ట్,చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి ఉద్యోగుల సంక్షేమనికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్ , ఐఎన్టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్,రామారావు ( ఫిట్ సెక్రటరీ,జె.వి.ఆర్ ఓసి ) బాలాజీ ( ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి) నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ,జే.వి.ఆర్ సి.హెచ్.పి ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి ,సురేష్, నాయకులు రషీద్,రఫీ, దావుద్,సదానందం,పొట్టి కిరణ్,శ్రీధర్,వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య ,రాజేందర్, సదానందం,మురళి, హఫీజ్, కట్ట కృష్ణ ,రవి కాంత్, రామంచి రాజయ్య ,కే.రవి ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేముల శ్రీనివాస్ దశ దినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే..

- కుటుంబానికి ఉపాధ్యాయ సంఘాలు ఆరు లక్షల విరాళం.




**కల్లూరు, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి :** స్వర్గీయ కామ్రేడ్ వేముల శ్రీనివాస్ సంస్కరణ సభ కప్పల బంధం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి పి.నివేదిత, రాష్ట్ర ఎఫ్ డబుల్ ఎఫ్ కన్వీనర్ జీ.వీ.నాగమల్లేశ్వరరావు, జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఉద్దండు షరీఫ్, జిల్లా కార్యదర్శులు వి.వి.రామారావు, కొల్లేటి నిర్మల, వివిధ మండలాల బాధ్యులు, టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. టీఎస్ యుటిఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ స్కీం నుంచి ఆరు లక్షల రూపాయలు చెక్కుని ఎమ్మెల్యే చేతుల మీదుగా వేముల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు వేముల శ్రీనివాస్ సతీమణి వేముల స్వాతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి జి వి నాగమల్లేశ్వరరావు, కే నిర్మల, జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శులు వి రామారావు, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎస్ కే వద్ద షరీఫ్, మండల యూటీఎఫ్ బాధ్యులు రాయల నాగేశ్వరరావు బి స్వామ్ల నాయక్, ప్రధాన కార్యదర్శి కే విజయ్ ఇతర మండల యు టి ఎఫ్ బాధ్యులు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు పుర ప్రముఖులు పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు.